## డాగ్ ఫీడింగ్ జోన్లలో దాహం తీర్చేందుకు
# నీరు ఏర్పాటు చేయాలి

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** వేసవి కాలం దృష్ట్యా వీధి కుక్కల కోసం ఏర్పాటు చేసిన డాగ్ ఫీడింగ్ జోన్లలో జంతువుల దాహం తీర్చేందుకు ప్రత్యేకంగా నీరు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి.హరీష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వీధి




కుక్కల సమస్యల నియంత్రణకు వార్డు లెవెల్ కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వీధి కుక్కల సమస్యలను శానిటరీ ఇనస్పెక్టర్ అధ్యక్షతన వార్డ్ లెవెల్ కమిటీ సభ్యులు ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.వార్డు కమిటీ సభ్యులందరూ వారానికి ఒక్కసారైనా సమావేశం నిర్వహించుకుని ఆ వార్డు లోని వీధి కుక్కల సమస్యలపై సమీక్షించాలన్నారు.

## నీటి తొట్ల ద్వారా పశువులకు తాగునీరు

**తిరువూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** వేసవికాలంలో పశువులకు, జీవాల దాహం తీర్చడానికి గ్రామాల్లో ఉన్న నీటి తొట్లలో నీళ్లను నింపుతున్నట్లు వావిలాల పశువైద్యులు అభిలాష్ తెలిపారు.వేసవిలో ఆవులు గేదలు, గొర్రెలు, మేకలు పక్షులకు దాహం తీర్చడానికి ప్రభుత్వ దేశాలతో నీటి తొట్లను ఏర్పాటు చేశామన్నారు.మండలంలోని రాజుగూడెం గ్రామంలోని నీటి తొట్లను ఆయన పరిశీలించారు. మునకుళ్ళ, మల్లెల, వామకుంట్ల, ఎర్రమాడు, పెద్దవరం గ్రామాల్లో కూడా తొట్లలో నీటిని నింపామన్నారు.



## యువత యేసుక్రీస్తు ఆదర్శాలను అనుసరించాలి

**తిరువూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ మధిర రోడ్డు ఆర్సియం చర్చి నుండి పట్టణంలోని పుర వీధుల్లో గుడ్‌ఫ్రైడే (పరిశుద్ధ శుక్రవారం) యేసుక్రీస్తు సిలువపై చేసిన



త్యాగాన్ని మానవాళి పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమను గుర్తుచేసే పవిత్రదినం సందర్భంగా ఆరాధన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఫాదర్ జంగం విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ రోజు మన పాప పరిహారార్థం క్రీస్తు చేసిన మహా త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రేమ క్షమాగుణం త్యాగనిరతి వంటి గొప్ప విలువలను మన జీవితాల్లో అలవర్చు కోవాలని ఈ సందర్భంగా యేసుక్రీస్తు చూపిన మార్గం మనిషిని మంచితనానికి సేవాభావానికి నడిపించే దారిగా నిలుస్తుందని ఫాదర్ జంగం విజయకుమార్ తెలిపారు. క్షమాగుణాన్ని అలవరచుకుని సమాజంలో మంచి మార్పుకు కారణ మవ్వాలని పేర్కొన్నారు. యువత యేసుక్రీస్తు ఆదర్శాలను అనుసరించి సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘర్ షాదీఖానా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**తిరువూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు టౌన్ హజ్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ హుస్సేన్ అధ్యక్షతన ఉర్దూ ఘర్ షాదీఖానా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. పట్టణంలోని సాయి రాఘవ ఎస్టేట్‌లోని షాదీఖానాలో నూతన చైర్మన్‌గా షేక్ ఉమర్‌కార్యవర్గ సభ్యులు టైల్స్ మస్తాన్ షేక్ లాలు షేక్ మస్తాన్ షేక్ హాసినలో చేత ప్రమాణాస్వీకారం చేయించిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లాఅనంతరం నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలు పూల బొకేలతో ఘనంగా సత్కరించారు.కూటమి నేతలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నేతలు ముస్లిం పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కాల్‌మనీ ప్రైవేట్ ఫైనాన్సర్ల కోరల్లో
# పేద బాధితులు గిలగిల

**ఎ కొండూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మైలవరం విజయవాడ అర్బన్ రూరల్ ప్రాంతాల్లో కాల్‌మనీ వ్యాపారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతూ ఈ కాల్‌మనీ కాలనాగుల కోరల్లో అనేక మంది పేదలు చిరు వ్యాపారులు ఇంకా ఇతర ఆర్థిక అవసారార్దులు తీసుకున్న కాల్‌మనీ వడ్డీ వ్యాపారుల వద్ద తీసుకుంటున్న అసలు సాధనకు వడ్డీ బాగా పెంచి ప్రతివారం ప్రతినెలా రోజువారీ అంటూ చిరువ్యాపారుల పేదల వద్ద అసలు సొమ్ము, వడ్డీ వసూల్లు చేస్తూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల చిరువ్యాపారుల వద్ద ఈ విధంగా కాల్‌మనీ వ్యాపారులు ఒత్తిడి తెచ్చి ఈ పేదల ప్రాణాలను సైతం బలి తీసుకుంటున్నారు. ఇటీవల చీమలపాడు పెద్ద తండాలో ఒక గిరిజన యువకుడు ఒక ప్రైవేట్ ఫైనాన్సర్ల వద్ద ఇంటికోసం కూలీ తీసుకొని చెల్లిస్తున్న చిన్నమొత్తం చెల్లింపులు అసలు వడ్డీ సొమ్ము ఆగిపోవడంతో ఫైనాన్సర్ల వల్ల ఆ గిరిజన బాధితుడి ఇంటికి వెళ్లి మిగిఇన కిస్తీ వడ్డీ అసలు సొమ్ము చెల్లించాలని బాగా ఒత్తిడి తెచ్చి ఆ గిరిజనుడి ఇంటికి తాళం వేసి నోటీస్ అంతించి మానసిక వ్యధకు గురిచేయడంతో బాధిత గిరిజనుడి తండా సమీపంలోని ఒక రైతుకు చెందిన రేకుల షెడ్డులో ఉరేసుకుని బలన్మరణం చెందడంతో ఆ గిరిజన కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోదనలు ఆర్తనాదాలతో హృదయవిదారకంగా మారాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఎపి స్టేట్‌లో ఈ కాల్‌మనీ కేటుగాళ్ల వడ్డీ వ్యాపారాన్ని నిషేధించి కోరల్లో చిక్కుకున్న పేదల ప్రాణాలు కాపాడిన అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని పలువురు ప్రశంసించారు. కాని నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈ కాల్‌మనీ ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## టఫే ఎఫ్ వై 26లో 2.14 లక్షలకు పైగా ట్రాక్టర్ల

**విజయవాడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** తమ ట్రాక్టర్ అమ్మకాలు సుమారు 2,14,951 విక్రయాలు జరిపి, మార్చి 2026లో కంపెనీ 37.4 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్మెంట్ లిమిటెడ్ (టఫే) వైస్ ఛైర్మన్ డాక్టర్ లక్ష్మీ వేణు తెలిపారు. తాము అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేస్తూ, గ్లోబల్ స్థాయిలో బలమైన ఉనికిని కొనసాగించామన్నారు.

## రెడ్‌మీ నోట్ 15 స్పెషల్ ఎడిషన్ ఆవిష్కరణ

**విజయవాడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** రెడ్‌మీ నోట్ 15 స్పెషల్ ఎడిషన్ లాంచ్ చేస్తున్నట్లు షావోమి ఇండియా ప్రతినిధులు తెలిపారు. అల్ట్రాస్లిమ్ డిజైన్, అద్భుతమైన డిస్‌ప్లే రెడ్‌మీ నోట్ 15 స్పెషల్ ఎడిషన్ ఎఫ్హెచ్డీ ప్లస్ రిజల్యూషన్, 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్‌తో, 6.77 అంగుళాల కర్వ్‌డ్ అమోలెడ్ డిస్‌ప్లే, కవలం 7.35 ఎంఎం,178 గ్రాముల బరువు, స్లీక్ 3డీ కర్వ్‌డ్ డిజైన్ తో స్మార్ట్ ఫీచర్లు ఒకేచోట చేర్చిన ఈస్మార్ట్‌ఫోన్ బ్రౌజింగ్, స్ట్రీమింగ్, గేమింగ్‌లో చాలా స్మూత్ విజువల్స్‌ను అందిస్తుందన్నారు.

## డెట్టాల్ సాటిలేని రక్షణను ప్రధానాంశంగా కొత్త కాంపైన్

**విజయవాడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** తన సాటిలేని రక్షణను ప్రధానాంశంగా హృదయాన్ని తాకే కొత్త కాంపైన్ చేస్తున్నట్లు క్రిముల నుండి రక్షించే డెట్టాల్ ప్రతినిధులు తెలిపారు. కుటుంబాలతో గల సంబంధాన్ని శక్తివంతం చేసే ఉద్వేగభరితమైన కథనంతో తల్లి సహజమైన సంరక్షణ విశ్వజనసీయమైన వాస్తవంపై అమ్మ, డెట్టాల్ వంటి రక్షణను ఏదీ ఇవ్వదంటూ ఈ ఫిల్మ్ కాంపైన్ రూపొందించామన్నారు.

# విజయవాడ వార్త



## మొక్కల సంరక్షణ,కాలుష్య నివారణ పై చర్యలు తీసుకుంటాం : జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** మొక్కల సంరక్షణ,కాలుష్య నివారణపై మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు తీసు కుంటుందని జిల్లా కలెక్టర్,స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన కమీషణర్ ధ్యానచంద్రతో కలిసి కృష్ణలంక,ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న బందర్ కెనాల్ బండ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బందర్ కెనాల్‌పై నాటిన మొక్కలకు స్ప్రింక్లర్ వ్యవస్థ ద్వారా అందిస్తున్న నీటి సరఫరాను వారు సమీక్షించారు. మొక్కల సంరక్షణ,పచ్చదన విస్తరణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులకవసరమైన సూచనలు చేశారు. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు కార్పొరేషన్ అమలు చేస్తున్న చర్యలను పరిశీలించారు. ముఖ్యంగా రహదారులపై కాలుష్య నియంత్రణ కోసం వినియోగిస్తున్న ప్రత్యేక (మిస్ట్) వాహనాల పని తీరును ప్రత్యక్షంగా వీక్షించి, మరింత సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఇంఛార్జి పి.సత్యకుమారి,సిబ్బంది పాల్గొన్నారు.



## బార్ అధ్యక్ష,కార్యదర్శులను అభినందించిన 'పడవల'

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** బెజవాడ బార్‌కు నూతనంగా ఎంపికై,పదవీ భాధ్యతలు స్వీకరించిన బార్ అధ్యక్షులు విష్ణుభొట్ల లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి వలిబోయిన కిరణ్‌కుమార్‌లను శుక్రవారం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్,న్యాయవాది పడవల ఏడుకొండలు పుష్పగుచ్ఛాన్నిచ్చి అభినందించారు.



## శాంతి సమాధానాల ప్రతీక శిలువమార్గం

**పెనమలూరు ఏప్రిల్3,ప్రభాతవార్త :** సేవచేయడంలో ప్రాణత్యాగానికి ప్రతీకగా క్రీస్తుప్రభుని సిలువ వేసిన రోజును గుడ్‌ఫ్రైడే వేడుకగా జరుపుకుంటారని శిలువయాత్ర ద్వారా ఆచరించి దేవుని ఆశీస్సులు పొందడంతోపాటు క్రీస్తుప్రభుని శిలువ వేసిన విధానాన్ని తెలిపేలా బహిరంగ శిలువ మార్గంలో శిలువను ఎత్తుకొని పయనించారు.క్రైస్తవ్యం అనేది ప్రజలందరికీ



శాంతిమార్గాన్ని తెలియజేయడమేనని పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ తెలిపారు.పోరంకి గ్రామంలోని బీజేఆర్ నగర్‌లో గుడ్‌ఫ్రైడే వేడుకల్లో పాల్గొని క్రైస్తవులందరికీ శుభశుక్రవారపు శుభాకాంక్షలు తెలిపారు.కఠినమైన ఉపవాసాలు శాంతి సమాధానాన్ని బోధించేలా ఆదరణ పొందిందన్నారు.క్రైస్తవ సంఘాల పెద్దలతో కూటమి ప్రభుత్వం మీకు అందుబాటులో ఉంటుందని ప్రార్థన మందిరాల నిర్మాణాలకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

## మోడీ,చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

**విజయవాడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** విజయవాడ 35వ డివిజన్ పేజ్జోనిపేట మసీదు సెంటర్ వద్ద అంకయ్య ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు నగర ఉపాధ్యక్షులు కొట్టేటి హనుమంతరావు పాలాభిషేకం చేసి,



అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీ రాజధానిఅమరావతి బిల్లుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. బిల్లు ఆమోదం ద్వారా ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ ఆవశ్యకత దేశవ్యాప్తంగా మరోసారి కావటం ఏపీ రాజధాని అమరావతి నగర ఉజ్వల భవిష్యత్తుకు దో హోదా పడుతుందని ఆయన తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కొండ, ప్రదీప్, సయ్యద్ ఖాదర్ హుస్సేన్, తాడేపల్లి సాయిబాబా, సయ్యద్ ఫయాజ్ హుస్సేన్, షేక్ ముజీబ్. మీరా తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల భవనాలు

**ఎ కొండూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం ఎ కొండూరు క్రాస్ నుండి విసన్నపేటకు వెళ్లే రహదారికి సమీపంలో 2011లో ప్రభుత్వం నిర్మించిన ఎ కొండూరు, చీమలపాడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల క్వార్టర్స్ దిక్కు దివాణం లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. లక్షల రూపాయలతో నిర్మించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల క్వార్టర్స్‌లో 2011 నుండి నేటివరకు ఏ అధికారి నివాసం లేదు. ఈ క్వార్టర్స్‌కు ఆలనాపాలన లేకపోవడంతో క్వార్టర్స్ తలుపులు దర్వాజాలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ శాఖకు సంబంధించి బీట్ ఆఫీసర్లు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ల రిక్రూట్‌మెంట్ లేకపోవడం ఉన్న ఉద్యోగులు రిటైర్‌మైంట్ తర్వాత ఇన్‌చార్జ్ వ్యవస్థ తప్ప రెగ్యులర్ అధికారులు లేకపోవటంతో తిరువూరు లక్ష్మీపురం ఎ కొండూరు చీమలపాడు గంపలగూడెం విసన్నపేట మండలాల్లో ఉన్న ఫారెస్ట్ అడవులు అటవీ భూములు సంరక్షించే నాథుడే లేకపోవడంతో వేలాది ఎకరాల ఫారెస్ట్ భూములు బడాబాబులు భూములు ఆక్రమించుకొని మామిడితోటలు ఇంకా ఇతర పంటలు సాగుచేస్తున్నారు. అర్హులైన నిరుపేదలు ఫారెస్ట్ భూములు ఆక్రమిస్తే కేసులు పెడుతుంటారని పట్టణాల నుండి వచ్చి ఫారెస్ట్ భూములు ఆక్రమించుకున్న బడాబాబులు కబ్జాదారుల విషయంలో ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉందని పలువురు ఫారెస్ట్ అధికారుల తీరును విమర్శించారు.



## భక్తి శ్రద్ధలతో శుభ శుక్రవారం

**పెనమలూరు ఏప్రిల్3,ప్రభాతవార్త :** శిలువలో యేసుప్రభువు చేసిన ప్రార్థన చరిత్రగతిని మార్చి యావత్ ప్రపంచాన్ని తనవైపుకు త్రిప్పుకునేలా చేసింది. వీరేమి చేస్తున్నారో వీరికి తెలియదు కనుక వీరిని క్షమించు అన్న యేసు ప్రార్థన ప్రతిఒక్కరినీ




ఆలోచింప చేసింది.అంతటి బాధ అవమానంలో కూడా యేసుక్రీస్తు అసాధారణమైన అసమానమైన ప్రార్థన చేసాడు. సర్వమానవాళికంతటికీ సర్వపాప పరిహారార్థమైన క్షమాపణను యేసుక్రీస్తులో అనుగ్రహించారు.ఆ శుక్రవారాన్నే శుభశుక్రవారంగా మార్చాడు.మనిషి కొరకు దైవమే కరిగి వెలిగాడు దీనినే గుడ్‌ఫ్రైడేగా పిలుస్తారు.గుడ్‌ఫ్రైడే సందర్భంగా భక్తిశ్రద్ధలతో పెనమలూరు నియోజకవర్గంలో భక్తులు శుభశుక్రవారపు దినాన్ని ఆచరించారు.పలు ప్రార్థన మందిరాల్లో ఉదయం 9గంటల నుండి 3గంట వరకు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. సర్వమానవాళి కొరకు శిలువలో ఏసుక్రీస్తు పలికిన ఏడు కరుణారసధారలైన ఏడుమాటలు జ్ఞాపకం చేసుకున్నారు.అనంతరం ఆనాడు యెరూషలేము వీథులలో యేసును శిలువ వేయడానికి ఎలాగు గొల్గొతాకొండకు తీసుకు వెళ్ళారో కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ప్రతిసంవత్సరం తపస్సుకాలాన్ని ఆచరిస్తారు. మూంట్ కార్మెల్ చర్చి ఫాదర్ శౌరి ఆధ్వర్యంలో శుక్రవారం గంగూరు నుండి కానూరు వరకు భక్తులు విశ్వాసంతో శిలువలను చేతపట్టి శిలువ మార్గంలో పాల్గొన్నారు.ఏసుక్రీస్తును రోమన్‌లు ఎలాగు హింసలకు గురిచేసారో,చేతులకు కాళ్ళకు మేకులు కొట్టి ఎలా శిలువ నెక్కించారో బహిరంగంగా బందరురోడ్డుపై ప్రజలందరికి అర్థమయ్యేలా కన్నులారా చూచునట్లుగా అద్భుతమైన ప్రదర్శనిచ్చారు.వేలాది మంది భక్తులు బారులుతీరి ఏడుస్థలాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన కుటుంబాన్ని
# రక్షించిన రూరల్ పోలీసులు

**నరసరావుపేట క్రైమ్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలోని గుంటూరు రోడ్డులో బలవర్మనానికి ప్రయత్నిస్తున్న కుటుంబాన్ని రూరల్ పోలీసులు రక్షించారు. రూరల్ ఎస్సై కిషోర్ తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. దుర్గి కి చెందిన త్రివేణి అమరేంద్ర





కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడేందుకు నిర్ణయించుకుంది. సంతమాగులూరు రోడ్డు నుండి కారులో వారు పట్టణ శివారులోని ఎస్ ఆర్ కే టి కాలనీ కు వారు చేరుకున్నారు. త్రివేణి అమరేంద్ర కుటుంబ సభ్యులు చందు రూరల్ పోలీసులకు ఈ సమాచారాన్ని అందించారు. డంపింగ్ యార్డ్ సమీప ఫ్లైఓవర్‌పై ఇద్దరు చిన్నారులతో ఉండగా పోలీసులు గుర్తించారు.అప్రమత్తమైన పోలీసులు వెంటనే స్పందించి సెల్ నెంబర్ ఆధారంగా లోకేషన్‌ను గుర్తించి ట్రేస్ చేశారు. అనంతరం అక్కడికి చేరుకుని కుటుంబాన్ని సురక్షితంగా కాపాడారు.ఈ సందర్భంగా నరసరావుపేట రూరల్ ఎస్సై కిషోర్,పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి, సమస్యలకు ఆత్మహత్యే పరిష్కారం కాదని అవగాహన కల్పించారు.సమయస్ఫూర్తితో స్పందించిన పోలీసులకు స్థానికులు అభినందనలు తెలిపారు.

## సీరియస్‌గా తీసుకున్న ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మాచర్లలో ఓ ప్రభుత్వ ఉద్యోగి పట్ల కామాంధుడు కర్కశంగా ప్రవర్తించిన సంఘటనతో కలకం రేగింది. దాహంగా ఉందంటూ తలుపుకొట్టడంతో ఆమె తలుపు తెరిచింది. నీరు తెచ్చేందుకు ఆమె లోపలికి వెళ్లగానే దౌర్జన్యంగా ఇంట్లోకి ప్రవేశించాడు. మెడపై కత్తిపెట్టి బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఆమెను చిత్రహింసలకు గురి చేశాడు. బాధిత మహిళ కథనం ప్రకారం... సత్తెనపల్లికి చెందిన మహిళ మాచర్ల పట్టణంలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తుంది. ఏడాది కాలంగా స్థానికంగా ఓ ఇంట్లో ఒంటరిగా అద్దెకు ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం 50 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి దాహంగా ఉందంటూ ఆమె ఇంటి తలుపుతట్టాడు. ఇంట్లో నుంచి బయటికి వచ్చిన ఆ ఉద్యోగిని నీరు తెచ్చేందుకు తిరిగి ఇంట్లోకి వెళ్తుండగా.. ఆ ఆగంతకుడు ఆమె వెనకాలే ఇంట్లోకి చొరబడి గొంతుపై కత్తి పెట్టాడు. చంపేస్తానంటూ బెదిరించి, ఆమె చేతులను వెనక్కి కట్టి నగ్నంగా చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అతని బారి నుంచి తప్పించుకునేందుకు తనకు ఎయిడ్స్ ఉందనడంతో కోపోద్రిక్తుడై ఆమె జననాంగంలోకి ఇనుప చువ్వను చొప్పించి వెళ్లిపోయాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె స్పృహ కోల్పోయింది. కొద్దిసేపటికి తేరుకుని కేకలు వేయగా స్థానికులు ఆమెను మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు చేర్చారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట వైద్యశాలకు రిఫర్ చేశారు. పోలీసులు బాధితురాలితో మాట్లాడి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

**సీరియస్‌గా తీసుకున్న ఎమ్మెల్యే..**

మహిళపై జరిగిన అత్యాచార ఘటనపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా స్పందించారు. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠికి ఫోన్ ద్వారా విషయం చెప్పి, నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. బాధితురాలికి అండగా ఉంటామన్నారు. మహిళల భద్రతకు పెద్దపీట వేసి కూటమి ప్రభుత్వంలో వారికి హాని చేయాలని చూసే ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారితో అత్యాచార కేసు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ టీవీ ఫుటేజ్‌తో అనుమానితుడిని పోలీసులు గుర్తించారు. క్లూస్‌టీం ఘటనాస్థలంలో సాక్ష్యాలు సేకరించారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

## లోకేష్‌ను"రన్ ఫర్ జీసస్‌కు ఆహ్వానించిన క్రైస్తవ ఐక్య వేదిక

**మంగళగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఈ నెల 4 వ తేదీ న నిర్వహించనున్న "రన్ ఫర్ జీసస్" శాంతి ర్యాలీకి ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఆహ్వానించారు.. ఈ మేరకు క్రైస్తవ ఐక్య



వేదిక బుధవారం ఆయన్ను కలసి ఆహ్వానాన్ని, వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో.. పీ. తిమోతి, బీ. రవి ప్రకాష్.. ఆర్. వై. దాస్, ఏ. వీ. ఎస్. మణి, కే. రూఫస్, బేతు ప్రశాంత్, కలకోటి ఎలీషా ,బెల్లం కొండ శివాజీ రాజు,బేతళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఐసీఐ ప్రు జీపీపీ ఫ్లెక్సీతో జీవితకాలం పాటు గ్యారెంటీ ఆదాయం

**విజయవాడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** జీవితకాలం పాటు కచ్చితమైన ఆదాయ భరోసాను ఒక సరళమైన, ఫ్లెక్సిబుల్ స్ట్రక్చర్ ద్వారా ఐసీఐసీఐ ప్రు గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీ అందిస్తుందని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ వికాస్ గుప్తా తెలిపారు. కస్టమర్లకు ఇందులో 7 ఫ్లెక్సిబుల్ ఆప్షన్లను అందిస్తు న్నామన్నారు. ముఖ్యంగా ఈ ప్రొడక్ట్ వేవర్ ఆఫ్ ప్రీమియం అంటే ప్రీమియం మినహాయింపు ఆప్షన్ తో కూడిన జాయింట్ లైఫ్ సదుపాయాన్ని అందిస్తుందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యం

## ఎమ్మెల్యే రామాంజనేయులు

వట్టిచెరుకూరు, ఏప్రిల్3, ప్రభాతవార్త : ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు అధికారులను ఆదేశించారు.ప్రత్తిపాడు నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ..ప్రజా సమస్యలను నిర్ణీత వ్యవధిలో పరిష్కారం చూపి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం చూపడం కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు.ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులను పారదర్శకంగా స్వీకరించి, సంబంధిత శాఖలకు పంపించి తక్షణ చర్యలు తీసుకునే విధంగా చేపట్టడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా పరిగణించి నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి పనిచేస్తున్నారని చెప్పారు. సమస్య పరిష్కారంలో ఆలస్యం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని ప్రజలు గృహ పెన్షన్ వైద్యం డ్రైనేజ్ సిసి రోడ్ల నిర్మాణం పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలియజేశారు. అందరి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా ఎడ్ల పందేలు,విజేతలకు బహుమతులు పంపిణీ

**తెనాలి మున్సిపాలిటీ, ఏప్రిల్3,(ప్రభాతవార్త):** ఆలపాటి శివరామకృష్ణయ్య స్మారక జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గత ఐదు రోజులుగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు జరిగిన బండలాగుడు పోటీల్లో 50 కి పైగా ఒంగోలు జాతి గిత్తలు పోటీల్లో పాల్గొన్నాయి. ఆరో రోజు శుక్రవారం జూనియర్స్ విభాగంలో ఒంగోలు జాతి గిత్తల బండలాగుడు పోటీలు నిర్వహించారు. గురువారం జరిగిన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ఓ వ్యక్తి చేసిన అద్భుత ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. తెనాలి పట్టణానికి చెందిన వేల్పూరి వెంకటేశ్వరరావు 140 కిలోల బరువు ఉన్న గుండును అవలీలగా ఎత్తిపడేశాడు. దాదాపు 5 6 సార్లు భారీ బరువు ఉన్న ఆ గుండును పైకి ఎత్తి పడేసి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతిఏటా ఎడ్ల బల ప్రదర్శనను జాతీయస్థాయిలో నిర్వహిస్తూ పశు పోషకులను ప్రోత్సహిస్తూ రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్ల ప్రదర్శనలు ఏర్పాట్లు చేసి రైతులపై తనకున్న అభిమానాన్ని తెలుపుతున్న శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను పలువురు



ప్రేక్షకులు అభినందించారు. అదేవిధంగా శుక్రవారం 6 పళ్ళ జతలు పోటీలు మరియు జూనియర్స్ విభాగంలో పోటీల్లో పాల్గొనటానికి సమీప గ్రామాల నుండి ఒంగోలు జాతి గిత్తల ఎడ్ల జతలు ప్రాంగణానికి చేరుకున్నాయి.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలి : సిపిఎం డిమాండ్

**పెదనందిపాడు, ఏప్రిల్ 3, (ప్రభాతవార్త) :** జిల్లా వ్యాపితంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు పెట్టి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన సి.పి.ఎం. పార్టీ మండల కమిటీ సమావేశంలో రామారావు పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి మండల నాయకులు కాపు వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు .మొక్కజొన్న క్వింటాలు 2400 రూ.లు ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సి ఉండగా , ప్రభుత్వం స్పందించకపోవడంతో, రైతాంగం దిక్కుతోచని స్థితిలో 1600 రూపాయలకు ప్రైవేటు వారికి అమ్ముకోవాల్సి వస్తుందని అన్నారు. కింటాకు ఎనిమిది వందల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు .రైతాంగం అనేక వ్యయ ప్రయాసల కోర్చి, పెట్టుబడులు పెట్టి, పంట పండిస్తే, గిట్టుబాటు ధరలు రావడం లేదన్నారు.శనగలు క్వింటా 5875 రూ.లకు మార్కుఫెడ్ కొనుగోలు చేయాల్సి ఉండగా ,కేవలం 5 వేల లోపు ప్రైవేటు వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని, రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మార్క్ఫెడ్ ద్వారా శనగలు, మొక్కజొన్నలు మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ,లేనిచో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని అన్నారు . సి.పి.ఎం .మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు



మాట్లాడుతూ, పెదనందిపాడు, కాకుమాను మండలాలలో, దళితుల స్మశానాలకు చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించాలని, నాగులపాడు ఎస్టీ కాలనీకి మంచినీటి ట్యాంక్ నిర్మించి, మంచినీటి సౌకర్యం కల్పించాలని, డ్రైనేజీ వ్యవస్థలు బాగు చేసి దోమల బారి నుండి, మురుగు దుర్వాసన నుండి ప్రజలను కాపాడాలని , పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కోరారు. గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించేందుకు, నల్లమడ ఆధునికరణకు తక్షణమే నిధులు కేటాయించి ,పనులు ప్రారంభించాలని సమావేశంలో తీర్మానించారు.ఈ సమావేశంలో సి.పి.ఎం.పార్టీ సభ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, కందుల శ్రీనివాసరావు,జంపని రామారావు, ఫణిదపు భువనేశ్వరి, మర్రి లక్ష్మి, నల్లమోతు రాజేంద్ర,పసుపులేటి శేషగిరిరావు లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

## రాష్ట్రస్థాయి రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక

**గుంటూరు విద్య, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** విజయవాడలోని స్వాతంత్ర సమరయోధుల భవనం నందు రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీటిఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు సి వి ప్రసాద్ అధ్యక్షత వహించడం జరిగింది. సివిప్రసాద్ మాట్లాడుతూ 30 రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల పైగా కలయికతో ఐక్యవేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఇన్ని సంఘాలు ఏకమై సమస్యల సాధన కోసం జతకట్టడం ఇదే మొదటి సారి అని తెలిపారు. రిజిస్టర్ సంఘాలను రాష్ట్ర విద్యాశాఖ చర్చలకు పిలవకుండా కేవలం రికగ్నైజ్డ్ సంఘాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడాన్ని ఐక్యవేదిక ఖండిస్తున్నదనీ అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల సాధన కోసం, పిఆర్సి, ఐఆర్, డిఏ, పాత బకాయిలు ఆర్థికపరమైన సమస్యలు పొందడంపై కార్యాచరణ ఏర్పాటు చేయడం కోసం రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో కృష్ణమోహన్ (టి ఎన్ యు ఎస్ ఏపీ), శరత్చంద్ర (బిటియే అమరావతి), సోమరౌతు శ్రీనివాస రావు (పీఎంటిఎఫ్), గంగాభవాని , వీర రాఘవరావు ( జి వి టి), అన్నం శ్రీనివాస్, వాసవి సురేష్( పిటిఎఫ్), కాజా రహమతుల్లా (ఆర్ టి ఏ), ఇర్ఫాన్ అలీ ఖాన్ (ఏఐటిఏ), పద్మజ (మహిళా ఉపాధ్యాయ సంఘం), టీవీ రామకృష్ణ (ఎం ఈ ఓ2 అసోసియేషన్), శ్రీనివాసులు (ఏపీపీఎస్ హెచ్ఎం అసోసియేషన్), పెంచలయ్య (ఎంటిఏ), సుధాకర్ రెడ్డి (ఎస్ టి యు డి), గణేష్ (దివ్యాంగుల టీచర్స్ అసోసియేషన్), వెంకటసుబ్బయ్య , వీరయ్య (ఏపీ పి జి టి ఏ),



చందన రావు (ఎస్ టి ఏ), పూర్ణచంద్ర నాయక్( ఏపీ టి డబ్ల్యూ టి ఏ), అమర్నాథ్ (ఆదివాసి టీచర్స్ అసోసియేషన్), లక్ష్మణ్ (ఏపీ జి టి డబ్ల్యూ ఏ ఎస్ సి ఆర్ టి ఏ), పోలయ్య (టిఆర్ఇటిఎల్ ఏ, సోమశేఖర్( ఎస్ ఇ ఏ), రెడ్డమ్మ (అమరావతి టీచర్స్ అసోసియేషన్) తో పాటు ఎస్సీ ఎస్టీ యు ఏపీ, ఎస్సీ ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ , బి టి యు ఏపీ, నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ ( జయరాం నాయక్ వర్గం) మరియు ఇతర సంఘాలు మద్దతు పలికాయి.

**రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల యునైటెడ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక..**

చైర్మన్గా సి వి ప్రసాద్ (ఏపిటిఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు), సెక్రటరీ జనరల్ గా సోమరౌతు శ్రీనివాసరావు ( పీ ఎం టి ఎఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు)..శుక్రవారం జరిగిన రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల యునైటెడ్ ఆర్గనైజేషన్, రుసో రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగింది.రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల యునైటెడ్ ఆర్గనైజేషన్.. చైర్మన్ గా సివి ప్రసాద్ (ఏపీటిఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు), సెక్రటరీ జనరల్ గా సోమరౌతు శ్రీనివాసరావు (పీఎంటిఎఫ్), కోశాధికారిగా ఎం. మీరయ్య (ఏపీ పి జి టి ఏ), కో చైర్మన్ లగా ఎస్ రాజేశ్వరి (మహిళా ఉపాధ్యాయ సంఘం), ఆర్ సుధాకర్ రెడ్డి (ఎస్ టి యు డి), అన్నం శ్రీనివాస్ (పూలే టీచర్స్ ఫెడరేషన్), ఖాజా రహమతుల్లా (ఆర్ టి ఏ), ఎం అమర్నాథ్ (ఏ టి ఏ), కే పూర్ణచంద్రనాయక్ ( ఏపీ టి డబ్ల్యూ టి ఏ), శ్రీనివాసులు (పిఎస్ హెచ్ఎంఏ)డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా డి.పెంచలయ్య (మహా జన టీచర్స్ అసోసియేషన్), గణేష్ (దివ్యాంగుల టీచర్స్ అసోసియేషన్), లక్ష్మణ్ (ఏపీ జి టి డబ్ల్యూ ఏ ఎస్ సి ఆర్ టి ఏ),పొరయ్య (టిఆర్ఇటిఎల్ ఏ),సుధీర్ ( ఏపీపీడీఏ), వెంకటసుబ్బయ్య( ఎస్ ఈ ఏ ఏ పి ), మహిళా కార్యదర్శిలు గా గంగాభవాని( ఓ జి వి టి) తో పాటు 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది. ఎన్నికల అధికారిగా టి ఎన్ యు ఎస్ ఏపి రాష్ట్ర నాయకులు చంద్ర కృష్ణ మోహన్ వ్యవహరించారు.

# బీసీల హక్కుల సాధనకు బీసీ ధర్మదీక్ష

## ఏప్రిల్ 11 నుంచి రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష

**మంగళగిరి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** బీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం భారత చైతన్య యోజన పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఏప్రిల్ 11వ తేదీ నుండి "బీసీ ధర్మదీక్ష" పేరుతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు పార్టీ నాయకులు ప్రకటించారు. ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ప్రత్యక్ష పోరాటానికి దిగుతున్నామని స్పష్టం చేశారు.శుక్రవారం మంగళగిరి పట్టణంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట శివరాం ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, పూలే మండల్ భవన్ వేదికగా మంగళగిరి బిసివై పార్టీ కేంద్ర కార్యాలయంలో దీక్షకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.బీసీ సింహగర్జన సభలో ప్రభుత్వం ముందుంచిన ఐదు కీలక డిమాండ్లపై మార్చి 31 వరకు ఇచ్చిన గడువు ముగిసినా ఎలాంటి సానుకూల స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దశాబ్దాలుగా బీసీలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు వ్యతిరేకంగా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రామచంద్ర యాదవ్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బీసీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.బీసీల సామాజిక భద్రత కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం అమలు చేయాలి. అమరావతి రాజధానిలో బీసీల కోసం భవనాల నిర్మాణానికి భూములు కేటాయించాలి.రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ కులగణన చేపట్టి ఖచ్చితమైన జనాభా లెక్కలు వెల్లడించాలి. విద్య,



ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. నిర్వీర్యమైన బీసీ కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి.ప్రభుత్వం బీసీల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించిన ఆయన, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలు,ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఈ ధర్మదీక్షకు సంఘీభావం తెలుపుతూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిసివై పార్టీ రాష్ట్ర మహిళా కో కన్వీనర్ కాగితాల స్వాతి, గుంటూరు జిల్లా మహిళా కన్వీనర్ కొణతం చాముండేశ్వరి దేవి, యర్రకుల భాస్కర్ యాదవ్, చుండూరి శ్రీనివాసరావు, తాటి సాంబశివరావు, దానబోయిన వెంకటేశ్వరరావు, కే నరసింహారావు, కే వెంకటేశ్వరరావు, బి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాధి తోటలకు స్థలాలు కేటాయించాలని కోరుతూ

## ఆనందపేట క్రైస్తవ సమాధి తోట దగ్గర ఆందోళన నిర్వహించిన ఐక్య

**గుంటూరు విద్య, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** గత కొన్ని సంవత్సరాలుగా గుంటూరు నగరంలోని క్రైస్తవ సమాధి తోటలన్నీ అంగుళం భూమి కూడా లేక




మృతదేహాలను సమాధి చేసుకోవడం చాలా కష్టంగా ఉందని, ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని కోరుతూ గత ఐదు సంవత్సరాలుగా క్రైస్తవ సంఘాలు చేస్తున్న ఆందోళన ఉధృతం అయ్యింది. ఈ నేపథ్యంలో గుడ్ ఫ్రైడే రోజున ఆనందపేట సమాధుల తోట దగ్గర ఐక్య ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరిగింది. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆనందపేట క్రైస్తవ సమాధి వద్ద, పలువురు క్రైస్తవ విశ్వాసులతో ప్లే కార్డులు పట్టుకుని ఆందోళన నిర్వహిస్తున్న సమయంలో తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ సమాధులను సందర్శించడానికి వచ్చిన సందర్భంగా, ఎమ్మెల్యేకు సమస్యను చాలా లోతుగా డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర్ బాబు వివరించారు.తాము ఇప్పటివరకు తాసిల్దార్ దగ్గర నుండి ఆర్డీవోలు కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు తాము సమస్య పరిష్కారాన్ని కోరుతూ వినతి పత్రాలను ఇస్తూనే ఉన్నామని ఇటు ప్రభుత్వంలోనూ అటు అధికారులలో చాలా నిరక్ష్యం కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీ ఎమ్మెల్యేగా పట్టించుకోవాలని డాక్టర్ రాజ సుందర బాబు శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు.దీనికి సమాధానంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే స్థలం ఎక్కడ దొరుకుతుందో వెతికించి స్థలాలు కేటాయించే పరిస్థితి చూస్తానని చెప్పి ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఐక్య కార్యదర్శి గద్దం సురేష్ బాబు, సావిత్రిబాయి పూలే మహిళా సేవా సమితి అధ్యక్షురాలు డాక్టర్ మూకిరి సుధా లు మీడియాతో మాట్లాడుతూ వినతులు ఇవ్వటం అయిపోయిందని చాలా నిరక్ష్యం ప్రభుత్వంలో కనపడుతుందని ఇంకా రోడ్లెక్కి ఆందోళన చేస్తే కార్యక్రమాలు మొదలు పెడతామని ఇంకో వారం రోజులు మాత్రమే సమయం ఇస్తున్నట్లు వారు తెలిపారు.అదేవిధంగా క్రైస్తవుల ఐక్యతను చాటి చెబుతూ రేపు ఉదయం జరిగే రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో క్రైస్తవులందరూ క్రైస్తవ యువత విశ్వాసులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు..

# స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## -స్మశాన వాటికలో సొంత నిధులతో అభివృద్ధి పనులు చేయించనున్న మంత్రి నారా లోకేష్

**తాడేపల్లి,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో తాడేపల్లి పోలకంపాడులోని ముస్లీం స్మశాన వాటికలో అభివృద్ధి చేయనున్న పనులకు రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్



అహ్మద్, పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకటరావు,నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ లు టిడిపి నాయకులు,ముస్లీం మత పెద్దలతో కలసి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.స్మశాన వాటికల్లో షెల్టర్,స్మశానం లోపలి వరకు సీసీ రోడ్డు,నీటి సదుపాయం,సేద తిరడానికి సిమెంట్ బల్లలు,లైటింగ్ గోడలకు రంగులు,మరుగుదొడ్లు అన్ని హంగులతో ఈ ముస్లీం బరియల్ గ్రౌండ్ లో సదుపాయాలు కల్పించనున్నారు.ఈ సందర్భంగా మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలోని స్మశాన వాటికలను తన సొంత నిధులతో అభివృద్ధి చేయడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.అఖరి మజీలిలో వారికి కుటుంబ సభ్యులు సాంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు నిర్వహించి గౌరవప్రదంగా సాగనంపాలనే ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ స్మశాన వాటికలను అన్ని హంగులతో అభివృద్ధి చేస్తున్నారని,మంగళగిరి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,ముస్లీం సోదరులు, పొలకంపాడు పరిధిలో ఉన్న ఆరు మసీదులను ముస్లీం మత్త పెద్దలు పాల్గొన్నారు.

# తెనాలిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**తెనాలి టౌన్,ఏప్రిల్3,(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం పట్టణంలోని చెంచుపేటలో గల ఆర్ సి ఎం చర్చిలో నిర్వహించిన యేసు సిలువ మార్గం నాటకం అందరినీ ఆకట్టుకుంది. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఎన్ఎస్ఎం యూత్ ఆధ్వర్యంలో ఈ



నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు.యేసు క్రీస్తు సిలువ వేయబడిన సన్నివేశాలలో నటీనటుల ప్రతిభ అందరిని ఆకట్టుకుంది. అదేవిధంగా అయితే నగర్ లోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి వద్ద గుడ్డు ఫ్రైడే పండుగ సందర్భంగా దైవజనులు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. నందివెలుగు గ్రామం జాషువా నగర్ లోని ఇమ్మానుయేలు ప్రార్థన గోపురం వద్ద గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు సందేశాన్ని అందించి అనంతరం పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఏ. భాను ప్రసాద్ మరియు దైవజనులు,సంఘ కాపరులు మరియు విశ్వాసినిలు పాల్గొన్నారు.

# అర్చక వ్యవస్థ పై మాట్లాడే అర్హత మంద కృష్ణ మాదిగకు లేదు

## -ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు ..కోనూరు సతీష్ శర్మ..

**గుంటూరు విద్య, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** అర్చక వ్యవస్థ మరియు బ్రాహ్మణ సామాజిక వర్గంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగకు ఆ వ్యవస్థ గురించి విమర్శించే అర్హత లేదని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ, బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జూపూడి రంగరాజు మండిపడ్డారు. శుక్రవారం గుంటూరు బ్రాడీపేటలోని హోటల్ సిందూరి వేదికగా అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ (ఏబీఎఫ్) నూతన జాతీయ కార్యదర్శిగా నియమితులైన వెలవర్తిపాటి పాండురంగ విఠల్ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా కోనూరు సతీష్ శర్మ మరియు జూపూడి రంగరాజు మాట్లాడుతూ.. అర్చక వ్యవస్థ అనేది వేల సంవత్సరాల చరిత్ర కలిగిన విశిష్టమైన వ్యవస్థ అని, ఇది రాజ్యాంగం ద్వారా వచ్చింది కాదని స్పష్టం చేశారు. అర్చక వ్యవస్థను మార్చే హక్కు గానీ, అధికారం గానీ ప్రభుత్వాలకు కూడా లేదని వారు పేర్కొన్నారు. గతంలో హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగిన ధర్నాలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి మద్దతుగా మాట్లాడిన మంద కృష్ణ మాదిగ, ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే ఇలాంటి ద్వంద్వ వైఖరి



అవలంబిస్తున్నారని విమర్శించారు.ఈ సందర్భంగాజాతీయ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన పాండురంగ విఠల్ను సభలో గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరుకు చెందిన ప్రముఖులు గొల్లపూడి రామకృష్ణారావు, బీఎస్ఆర్ కృష్ణ ప్రసాద్, కర్లపాలెం బాలకృష్ణ, ముప్పాళ్ల సాయిబాబులను మెమెంటోలతో సత్కరించారు. గుంటూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు శంకరమంచి లలిత శా

# కొండపాటూరు పోలేరమ్మ తల్లికి ఘనంగా కుంకుమ పూజ

**కాకుమాను ఏప్రిల్ 3, (ప్రభాతవార్త) :** శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం కుంకుమ పూజపూజకార్యక్రమం లో జిల్లా దేవాలయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గ్రంధి మాధవి పాల్గొని ప్రత్యేక పూజ



కార్యక్రమంనిర్వహించినారని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి జక్కా. శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో సదరు కార్యక్రమంలోని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పొన్నం. విరయ్య చౌదరి మరియు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేసినారు

# శాంతి సమాధానాల ప్రతీక శిలువ మార్గం

**పెనమలూరు ఏప్రిల్3,ప్రభాతవార్త :** సేవచేయడంలో ప్రాణత్యాగానికి ప్రతీకగా క్రీస్తుప్రభుని సిలువ వేసిన రోజును గుడ్ఫ్రైడే వేడుకగా జరుపుకుంటారని శిలువయాత్ర ద్వారా శాంతిమార్గాన్ని తెలియజేయడమేనని పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ తెలిపారు.పోరంకి గ్రామంలోని బీజేఆర్ నగర్లో గుడ్ఫ్రైడే వేడుకల్లో పాల్గొని క్రైస్తవులందరికీ శుభశుక్రవారపు శుభాకాంక్షలు తెలిపారు.కఠినమైన ఉపవాసాలు ఆచరించి దేవుని ఆశీస్సులు



పొందడంతోపాటు క్రీస్తుప్రభుని శిలువ వేసిన విధానాన్ని తెలిపేలా బహిరంగ శిలువ మార్గంలో శిలువను ఎత్తుకొని పయనించారు.క్రైస్తవ్యం అనేది ప్రజలందరికీ శాంతి సమాధానాన్ని బోధించేలా ఆదరణ పొందిందన్నారు.క్రైస్తవ సంఘాల పెద్దలతో కూటమి ప్రభుత్వం మీకు అందుబాటులో ఉంటుందని ప్రార్థన మందిరాల నిర్మాణాలకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.

# క్రైస్తవ ప్రార్థనా మందిరాలలో శుభశుక్రవారం ఆరాధనలు

**గుంటూరు విద్య,ఏప్రిల్ 3,పభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ విశ్వాసులు భక్తి శ్రద్ధలతో, ఉపవాసాలతో, ప్రార్థన లతో ఆచరించే సిలువ ధ్యాన ఆరాధనా దినమైన ఖిశుభ శుక్రవారంఖి, లేదా ఖిగుడ్ ఫ్రైడేఖి ప్రార్థనలు గుంటూరు నగరంలోని వివిధ క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి . ఏసు మరణానికి ముందు సిలువపై పలికిన ఏడు మాటలను ధ్యానిస్తూ గుడ్ ఫ్రైడే నాడు మధాహ్నం 12 నుంచి 3 గంటల వరకు ఖిసిలువ ధ్యానంఖి చేశారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ క్రైస్తవ ప్రార్థన మందిరంలో ప్రార్థనలు జరిపారు. గుడ్ ఫ్రైడే విశిష్టత గురించి మాట్లాడారు.ఏసు సిలువపై మరణానికి ముందు ఏడు మాటలు పలికాడు. అందులో మొదటిది ఖితండ్రీ! వీళ్లేం చేస్తున్నారో వీరెరుగరు. వీరిని క్షమించండిఖి అని తన తండ్రియైన యెహోవా దేవునికి విన్నవించాడు. తనను అవమానించి హింసిస్తున్న వారిని ఇలా క్షమించమని కోరడం దైవలక్షణం. రెండో మాటలో ఏసుకు ఇరువైపుల ఉన్న నేరస్థులలో ఒకడు ఏసు క్షమాగుణం చూసి చలించి, మంచి మనస్సుతో ఖిఏసు! నీ రాజ్యంలో నన్ను జ్ఞాపకం చేసుకోఖి అని వేడుకున్నాడు. ఆ క్షణంలోనే ఏసు పశ్చాత్తాపం చెందిన నేరస్థుడిని, ఖినేడు నీవు నాతో కూడా పరదైసులో ఉంటావిఖని అభయం ఇచ్చాడు. మూడో మాటలో తన సమీపంలో విలపిస్తున్న తల్లిని చూచి తన సోదర సమానుడయిన యోహాను అనే శిష్యుడిని చూపి, ఖిఅమ్మా! ఇదిగో నీ కుమారుడుఖి అని తల్లి బాధ్యతను స్వీకరించమని శిష్యుడికి ఉపదేశం చేశాడు. నాల్గవ మాట పలికే సమయానికి లోకమంతా చీకటి కమ్మింది. ఈ సమయం లోనే ఏసు తన తండ్రి అయిన యెహోవాతో, ఖిదేవా! నా దేవా! నన్నెందుకు చేయి విడిచావుఖి అని అన్నాడు.ఏసు కేవలం మూడు రోజుల మరణానంతరం పునర్జీవితుడై లేచాడు. ఇదే క్రైస్తవ విశ్వాసానికి పునాది. ఐదవ మాటలో నాకు దాహంగా ఉందనే మాట లోకానికి సంధించిన ప్రశ్న. ఆరవ మాటలో ఖిసమాప్తమైనదిఖి అన్నాడు. ఈ లోకంలో చేయవలసిన సర్వమానవ సంరక్షణలో పాప నిర్మూలన సమాప్త మయిందని అర్థం. ఏడవ మాటలో, ఖితండ్రీ! నీ చేతికి నా ఆత్మను అర్పిస్తు న్నానుఖి అని అన్నాడు. అప్పుడు అంతా చీకటిమయమైన స్థితి. ఈ సమ యంలో ఏసు పలికిన చివరి మాటను ఖిక్రై ఆఫ్ విక్టరీఖి అంటారు.

పాప విమోచకుడు, పావనమూర్తి అయిన ఏసు మరణం లోకానికి కొత్త రక్షణ ఇచ్చింది. ఆయన సిలువ త్యాగాన్ని స్మరించుకొంటూ ప్రార్థనలు చేసే చివరి ఉపవాస దినం శుభ శుక్రవారం. ఖినా మార్గంలో నడవాలనుకుంటే తనను తాను ఉపేక్షించుకుని సిలువనెత్తుకొని అనుసరించాలనిఖి ఏసు ముక్తి మార్గం ఏర్పరచాడు. అదే జీవన మార్గ దర్శనం. అంటూ ఏసుబాబు మాదిగ శుభ శుక్రవారం విశిష్టతను వివరించారు.

# ముట్లూరులో గుడ్ ఫ్రైడే శిలువ యాత్ర

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవ విశ్వాసులు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని మేజర్ పంచాయతీ ముట్లూరు గ్రామ వీధుల్లో పునీత శౌరి వారి దేవాలయ విచారణ గురువు ఫాదర్ మార్నేని జోసఫ్ దిలీప్ ఆధ్వర్యంలో శిలువ యాత్ర



నిర్వహించారు. క్రీస్తు అనుభవించిన శ్రమలను స్మరిస్తూ సిలువను భుజాన ధరించి యాత్రలో ముందుకు సాగారు. ఆర్‌సీఎం చర్చి నుంచి ప్రారంభమైన ఈ యాత్ర సెయింట్ జేవియర్స్ ఉన్నత పాఠశాల, పంచాయితీ కార్యాలయ రహదారి నుండి మెయిన్ రోడ్డు, అక్కటి నుండి ఆర్సీఎం చర్చి వద్దకు తిరిగి చేరుకుంది. యాత్రలో యేసుక్రీస్తు శిలువ గీతాలు ఆలపించారు. పాపుల రక్షణ కోసం యేసుక్రీస్తు అనుభవించిన శ్రమలు, శిలువ మార్గం, మానవాళి విమోచన కోసం చేసి త్యాగాన్ని స్మరించుకుంటూ భక్తులు శిలువను మోస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సిలువ మోసిన వల్లభనేని శౌరి కుమార్ మాట్లాడుతూ మానవాళి పాప విమోచన కోసం యేసుక్రీస్తు చూపిన త్యాగం వెలకట్టలేనిదని, ఆయన చూపిన ప్రేమ, శాంతి, రక్షణ మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఈ పవిత్రమైన రోజున సిలువ యాత్రలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. విచారణ గురువులు జోసఫ్ దిలీప్ మాట్లాడుతూ ప్రేమ, త్యాగ సందేశాలను ప్రజలకు వివరించారు. యేసుక్రీస్తు మానవాళి పాప క్షమాపణ కోసం సిలువపై చేసిన మహా త్యాగం, మానవాళి పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమను స్మరించుకునే పవిత్ర దినమే గుడ్ ఫ్రైడే అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రేమతో ముందుకు సాగడం క్షమాగుణాన్ని అలవర్చుకోవడం ద్వారా లోకంలో మంచి మార్పుకు ప్రతి ఒక్కరూ కారణం కావాలని అన్నారు. ఏసుక్రీస్తు ఆజ్ఞలను అనుసరించి ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్ సీఎం చర్చి సంఘ పెద్దలు, విశ్వాసులు, యువత, మరియదళ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో ఎంబిఏ పూర్వ విద్యార్థుల పరస్పర సహకారం

**తాడేపల్లి,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** కెఎల్ యూనివర్సిటీ ఎంబిఏ విభాగానికి చెందిన విద్యార్థి సంఘం నెక్సస్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల









పరస్పర సహకారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీంతోపాటు అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణ, అవగాహన, ప్రోత్సాహం కలిగించే వేదికగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంబిఏ చదివిన పూర్వ విద్యార్థిని రిషిత జాలాది "వ్యాపార రంగంలో కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యత పెరుగుతున్న నేపథ్యంలో మేనేజ్‌మెంట్ విద్యార్థుల పున: నైపుణ్య సాధన (రీ స్కిల్లింగ్) అనే అంశంపై సమగ్రంగా ప్రసంగించారు. ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్. రమేష్‌బాబు స్వాగత ప్రసంగం చేసి, భాగస్వామ్య ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ఎంహెచ్ఎస్, అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం. కిషోర్‌బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జ్ఞానం , నైపుణ్యాల అభివృద్ధి ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా రిషిత జాలాది విద్యార్థినిగా ఉన్నప్పుడు విభాగానికి చేసిన సేవలను స్మరించుకొని ఆమె ప్రతిభ, వృత్తి నైపుణ్యాలను ప్రశంసించారు. వివిధ విద్యాసంస్థలు నిర్వహించిన మేనేజ్‌మెంట్ మీట్స్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో పాటు విభాగంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డాక్టర్ ఎం. కిశోర్‌బాబు సత్కరించారు. డాక్టర్ సిహెచ్ బాలాజీ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. ఉదయశంకర్, ఎంబిఏ విభాగం మరియు నెక్సస్ బృందం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. విభాగంలోని మొదటి మరియు రెండో సంవత్సర ఎంబిఏ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విసి డాక్టర్ జి. పార్ధసారధి వర్మ, ప్రొఫెసర్ విసి డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ కె. రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, ఎంహెచ్ఎస్, అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం. కిశోర్‌బాబు, ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ల్లో కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి ఘనమైన రికార్డు

**తాడేపల్లి,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో కెఎల్‌యు విద్యార్థులు మరోసారి ఘనమైన రికార్డులు సాధించారు. అంతర్జాతీయ కంపెనీ నెక్స్ ఫర్ట్ కంపెనీలో రూ. 81లక్షల వార్షిక ప్యాకేజి సాధించాడు. అలాగే వివిధ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు నిర్వహించిన ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో



రూ. 52లక్షలు, 44, 40, 34లక్షలు వార్షిక ప్యాకేజిలను సాధించినట్లు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్ధసారధి వర్మ తెలిపారు. అలాగే 150మంది విద్యార్థులు 25లక్షలు, 630మంది విద్యార్థులు రూ. 15లక్షలు వార్షిక ప్యాకేజిలను దక్కించుకున్నారని పేర్కొన్నారు. ప్రముఖ కంపెనీలైన గూగుల్, హితాచి, తోషిబా, ఆమెజాన్, సర్వీస్ నౌ, జె.పి. మోర్గాన్ వంటి 342కంపెనీలు ఈ ఏడాది యూనివర్సిటీలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ డ్రైవ్ నిర్వహించారని వీటి ద్వారా 6వేల 3వందలకు పైగా ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్ పొందారని, 4వేల 750మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించారని ఆయన వెల్లడించారు. ప్లేస్‌మెంట్స్ డ్రైవ్ ఇంకా కొనసాగుతుందని మెరిట్ విద్యార్థులకు పెద్దస్థాయిలో ప్యాకేజీలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వాటిని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత 16సంవత్సరాలుగా అర్హత పొందిన విద్యార్థులందరికి యూనివర్సిటీ 100శాతం ప్లేస్‌మెంట్స్ అందించడం గర్వకారణంగా ఉందని పార్ధసారధి వర్మ చెప్పారు. తమ వర్సిటీలో ఇంజినీరింగ్, డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు చదివే విద్యార్థులకు ఉన్నతమైన, నాణ్యమైన విద్యను అందించడంతోపాటు నైపుణ్యాలను పెంపొందించేలా కప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత విద్యలో ఎప్పటికప్పుడు అత్యున్నత ప్రమాణాలను పాటించడం ద్వారా తమ విద్యార్థులు అద్భుతమైన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్నారని స్పష్టంచేశారు.

# ఏఎన్‌యులో పదోన్నతుల పదనిసలు..!

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్3, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో ఉద్యోగుల పదోన్నతుల (ప్రమోషన్స్) వ్యవహారం పలురకాలుగా పదనిసలు వినిపిస్తున్నాయి. ఉద్యోగుల పదోన్నతులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్స్, సీనియారిటీ విషయాలు తప్పకుండ పరిశీలించి పరిగణలోకి తీసుకోవాలి. సీనియర్‌లుగా ఉన్న ఉద్యోగులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంటుంది. ఉద్యోగ విరమణ చేసిన వారి స్థానంలో సర్వీస్, సీనియారిటీ ప్రామాణికంగా పదోన్నతులు కల్పిస్తారు. దీనికి ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్ ఎంతో కీలకంగా వ్యవహరిస్తుంది. ఉద్యోగులకు సంబంధించి ప్రతీ విషయాన్ని ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్‌లో పొందుపర్చాలి. ఈక్రమంలో ఉద్యోగులు కూడా వారికి చట్టబద్ధంగా దక్కాల్సిన పదోన్నతులను పొందేందుకు ఎంతో ఆశతో ఎదురుచూస్తుంటారు. వారికి దక్కాల్సిన పదోన్నతుల వ్యవహారంలో ఇబ్బందులు ఎదురైతే వాటిని పరిష్కరించుకునేందుకు ఎంతవరకైనా వెళ్తరనేది



ఏఎన్‌యులో స్పష్టంగా కనిపించింది. గత నెలలో కొందరు ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేశారు. వారి స్థానంలో పదోన్నతులకు దస్త్రం సిద్ధమైంది. ఈ దస్త్రంలో డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ హోదాలకు పదోన్నతులు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. అందులో ఓ అధికారి సంతకం కూడా చేసినట్లు సమాచారం. ఆ అధికారి సంతకం చేయకముందు ఒక ఉద్యోగి తనకు చట్టపరంగా, సర్వీస్ ప్రకారం సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి రావాలని అందులో తనపేరు లేదని రిజిస్ట్రార్‌కు లేఖ అందించారు. ఆ లేఖను ఆయన ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌కు పంపారు. పదోన్నతి కోరుకునే ఉద్యోగి మాత్రం తన పదోన్నతిని అడ్డుకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించి అన్యాయం చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇదిలా ఉంటే మరొక ఉద్యోగి తనకు పదోన్నతి రావాలని రెండు రోజుల ముందుగానే మరొక ఉన్నతాధికారి వద్ద గట్టిగా వాదించినట్లు తెలిసింది. ఈక్రమంలో నిబంధనలు ప్రకారం పదోన్నతులు ఇవ్వడంలేదా..? ఇస్తే ఉద్యోగులు ఎందుకు తిరగబడతారు..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉద్యోగ సంఘ నాయకులు ఉద్యోగుల తరుపున అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. అలాగే అధికారులు కూడా ఏ కేడర్‌లో ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుని ఆ కేడర్‌లో సమస్య పరిష్కరించేవరకు ఆ కేడర్ పదోన్నతిని నిలిపివేసి మిగిలిన కేడర్‌ల పదోన్నతులు చేపట్టాలనే వాదన కూడా వినిపిస్తుంది.

# నాలుగు చక్రాల తోపుడు బండిను అందజేసిన గళ్ళా మాధవి

**గుంటూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** గుంటూరు నల్లచెరువుకు చెందిన దిలావత్ నంగిలాల్ తమ కుటుంబ పోషణ కోసం నాలుగు చక్రాల తోపుడు బండి అవసరమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వినతిపత్రం ద్వారా కోరారు. నంగిలాల్ కుటుంబ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెంటనే స్పందించి, తన సొంత ఖర్చుతో నాలుగు చక్రాల తోపుడు బండిని తయారు చేయించి సహాయం అందించారు. శుక్రవారం నాడు నిర్వహించిన గ్రీవెన్స్ అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆ తోపుడు బండిని నంగిలాల్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా స్థిరపడాలని, వారికి





అవసరమైన సహాయ సహకారాలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ఈ తోపుడు బండి ద్వారా నంగిలాల్ తన జీవనోపాధిని మెరుగుపర్చుకుని కుటుంబాన్ని నడిపించగలడని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నంగిలాల్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అమరావతి ప్రపంచస్థాయి రాజధాని దిశగా అడుగులు వేస్తుంది

## రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమరావతి ప్రపంచ స్థాయి రాజధాని దిశగా అడుగులు వేస్తుందని, ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పంతో వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది ఏర్పడుతుందని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించిన రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడారు. మన కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చాక మన రాజధానిని శాశ్వత రాధానిగా పార్లమెంట్, రాజ్యసభల్లో ఆమోదింపచేశారన్నారు. రాష్ట్రంలో 5 కోట్ల ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాజధాని లేకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని కోసం రైతుల దగ్గరకు వచ్చి అడగ్గా 34 వేల ఎకరాలను 29వేల మంది రైతులు ఇచ్చారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా ప్రారంభించిన రాజధానిని మధ్యలో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏవిధంగా అధోగతి పాలుచేసాడో రాష్ట్ర ప్రజలందరికి తెలిసిందేనన్నారు. శాశ్వత రాజధానిగా ఆమోదం చేసాక జగన్మోహన్ రెడ్డి మావిగన్ అంటూ కొత్త పేర్లను సృష్టించిన



వ్యక్తి ఇతను ఒక్కడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి గొట్టిపాటి జనార్ధన్ బాబు, జిల్లా పార్టీ విభిన్న ప్రతిభావంతులు బాలరాజు, నాయకులు మందలపు వెంకటరత్నం, సుభాని పాల్గొన్నారు.

# పంచాయితీలకు ప్రత్యేకాధికారుల నియామకం

**పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** పంచాయితీలకు సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం పూర్తవడంతో అన్నీ గ్రామ పంచాయితీలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు తెలిపారు. ఆలూరు, చింతలపూడి, కసుక్రు, కట్టెంపూడి, ములుకుదురు, పంచాయితీలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రత్యేకాధికారిగా నియమితులయ్యారు. దండమూడి, దొప్పలపూడి, గాయంవారిపాలెం, జడవల్లి, పెదపాలెం, వడ్డిముక్కల గ్రామాలకు డిప్యూటీ ఎంపిడిఓ వేముల శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఆరెమండ, కొండముది గ్రామ పంచాయితీలకు మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. బ్రాహ్మణకోడూరు, మామిళ్ళపల్లి గ్రామాలకు ఎఈఈపిఆర్ డి. మదనమోహనరావును నియమించారు. చిన ఇటికంపాడు, నండూరు గ్రామ పంచాయితీలకు పశువైద్యశాల(నండూరు) వైద్యాధికారి డాక్టర్ జి. జీవన నియమితులయ్యారు. గోళ్ళమూడిపాడు, మునిపల్లె గ్రామాలకు ఐసీడిఎస్ సీడిపిఓ సిహెచ్ ఉమామహేశ్వరి నియమితులయ్యారు. జూపూడి పంచాయితీకి మండల విద్యాశాఖాధికారి-2 కొల్లి విజయభాస్కర్ నియమింపబడ్డారు. మాచవరం గ్రామ పంచాయితీకి వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి. రామకోటేశ్వరిని నియమించారు. మన్నవ గ్రామ పంచాయితీకి తెనాలి డిఎల్‌పిఓ వి. స్వరూపరాణి నియమింపబడ్డారు. పచ్చలతాడిపర్రు, వెల్లలూరు గ్రామాలకు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్‌ను నియమించారు. పెద ఇటికంపాడు, వల్లభరావుపాలెం గ్రామాలకు పశువైద్యాధికారి(చింతలపూడి) డాక్టర్ ఎ. శైలజ నియమింపబడ్డారు. సీతారామపురం గ్రామానికి పశువైద్యాధికారి(మునిపల్లె) డాక్టర్ ఎన్. ఉషారాణి, తాళ్ళపాలెం గ్రామ పంచాయితీకి పశువైద్యాధికారి(ములుకుదురు) డాక్టర్ యాస్మిన్‌ను నియమించారు. ఉప్పరపాలెం గ్రామ పంచాయితీకి ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్ జానీబాషా నియమితులయ్యారు.



# అన్ని దానముల కన్నా అన్నదానమె మిన్న

## తెదేపా గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధానకార్యదర్శి

**పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** అన్ని దానముల కన్న అన్నదానమె మిన్న అని టిడిపి గుంటూరు పార్లమెంట్ రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో శ్రీ



చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తున్న ట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో దేవాలయాలన్నీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మంచి అధికారులను నియమించుకొని స్వామివారి కైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత ్వం భక్తుల మనోభావాలకు అనుగుణంగా దేవాలయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్నీ దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు దేవాదాశాఖామంత్రి నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. దేవాలయాల్లో భక్తులకు అవసరమైన మౌళిక వసతులను కల్పించి, ప్రశాంతమైన వాతావరణాన్ని తీసుకొస్తున్నామన్నారు. అందులో భాగంగానే ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవస్వామివారి బ్రహో ్మత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు మాట్లాడుతూ దేవాలయాలను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారులు నిడమానూరి శ్రీనివాసరావు, బాపట్ల వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్లు మాజేటి జగన్నాథరావు, జయదేవ్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ దాసరి సింగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వసంతోత్సవం

**ములుకుదురు(పొన్నూరు), ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూనీలా రాజ్యలక్ష్మీ సమేత శ్రీ చెన్నకేశవస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం చూర్ణోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు. అర్చకస్వాములు రొంపిచర్ల అనిల్‌కుమార్, నారాయణం రవికుమార్‌లు స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆసనంపైకి వేంచేపు చేసి వసంతోత్సవానికి సంబంధించిన క్రతువును పూర్తి చేశారు. అనంతరం భక్తులకు వసంతాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు వసంతాన్ని ఒకరిపై ఒకరు చల్లుకొని ఆనందోత్సాహాలతో ఉత్సాహంగా గడిపారు. ప్రత్యేకాలంకరణలో ఉన్న శ్రీస్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 10గంటలకు భేరితాడనము, అంగహోమము, మూగబలి, కంకణ విసర్జనము, ధ్వజావరోహణము కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో ఉత్సవాలు



ముగిశాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు నేతృత ్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# డెడికెటెడ్ కమీషన్ బిసీల అధ్యాయన వివరాలు వెల్లడించాలి : కేశన శంకరరావు

**తాడేపల్లి,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు ట్రిపుల్ టెస్ట్ ఆర్డర్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఫిబ్రవరి 19న నియామకమైన డెడికెటెడ్ కమీషన్ గడువు ఈనెల 5వ తేదితో ముగియున్నందున బిసీల గృహ గణనతో పాటు వెనుకబాటు అధ్యాయన





వివరాలు వెల్లడించాలని ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు కోరారు. స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆ మేరకు ప్రభుత్వానికి విజ్ఞాప్తి చేశారు. సమగ్ర కుటుంబ సర్వేను 20ప్రశ్నలతో 38 వివరాలు సేకరించేలా గత డిసెంబర్ నుంచి మార్చి నెలాఖరుకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బందితో నిర్వహింపచేశారన్నారు. అన్నీ బిసి కుల సంఘాల వ్యక్తుల ప్రతినిధుల విజ్ఞప్తులను తీసుకొని, శాస్త్రీయంగా సమగ్ర కులగణనతో పాటు వివిధ బిసి కులాల వర్గీకరణ చేసి ఆయా కులాల వారీ జనాభా దామాషాల మేరకు రిజర్వేషన్లు కేటాయించాలని శంకరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శివరామ్ బాబాజీ, దానా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ హార్మోనిస్టు గోపరాజు శేషుకి కాళహస్తి కళావాహిని పురస్కార ప్రధానం

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై కాళహస్తి కళావాహిని ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థల నటులు, హార్మోనిస్టు, సంగీత విద్వాంసులు పొతకమూరి కాళహస్తీశ్వరరావు 17వ వర్థంతి సందర్భంగా ప్రముఖ హార్మోనిస్టు గోపరాజు శేషుకి కాళహస్తి కళావాహిని పురస్కార ప్రధానోత్సవ సభ జరిగింది. తొలుత పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కాళహస్తీశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు నటులు, దర్శకులు, ప్రయోక్త కాళహస్తి కళావాహిని అధ్యక్షులు ఎం. వి. ఎల్. నరసింహారావు



సభకు అధ్యక్షత వహించారు. ఋఖ్యఅతిథి నటులు, దర్శకులు, రచయిత, పాత్రికేయుడు, ఉపాధ్యాయులునడింపల్లి హనుమంతరావు, విశిష్ట అతిథిగా ప్రముఖ రంగస్థల నటులు , కవి, అవధాని డాక్టర్ దేవరపల్లి ప్రభుదాస్, సంస్థ ప్రధాన కార్యదర్శి పొతకమూరి తారక బ్రహ్మాచార్యులు, నాగవరపు నరసింహారావు, తదితరులు పాల్గొని కాళహస్తీశ్వరరావు నాటక రంగానికి, సంగీత రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రముఖ హార్మోనిస్టు భాషా ప్రవీణ గోపరాజు శేషుకు కాళహస్తి కళావాహిని పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం పాలమూరు కళావిపంచి హైదరాబాద్ వారు పల్లేటి లక్ష్మీకులశేఖర్ రచనకు, గుంపుల సుదర్శన్ దర్శకత్వం వహించిన మన్యంకొండ శ్రీవేంకటేశ్వరరావు మహాత్మ్యం పౌరాణిక చారిత్రాత్మక పద్యనాటకం ప్రదర్శించి ఆహుతులను అలరింపచేశారు.

# జగన్‌ను కలిసిన సైపుల్లా

**పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డిని రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైపుల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో పార్టీ స్థితిగతుల గురించి ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. నియోజకవర్గంలో వివిధ అనుబంధ సంఘాలకు సంబంధించిన కమిటీలు పూర్తి అయ్యాయా.... ఎవరైనా అసంతృప్తులు



ఉన్నారా...? పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై జగన్మోహనరెడ్డి సైపుల్లాతో మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈసారి అధిరాన్ని చేపట్టే విధంగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని జగన్ కోరినట్లు సైపుల్లా చెప్పారు.

# పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేసిన బాధితులు

**పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** పట్టణంలోని 26వ వార్డుకు చెందిన జీనత్ పర్వేజ్(26)వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే మృతి చెందిన కుటుంబ సభ్యులపై ఇంటి యజమాని చేయి చేసుకొన్నాడంటూ మృతురాలి బంధువులు అర్బన్ స్టేషన్ వద్ద న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. అయితే విషయాలపై ఫిర్యాదు తీసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేసి ఇందుకు కారకులైనవారిపై కఠిన చర్యలు తీసుకొంటామని పోలీసులు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన కారులు ఆందోళన విరమించారు.

# క్రికెట్ బుకీల అరెస్టు శుభపరిణామం

## ఎంఐఎం నాయకులు మోలాలి

**నరసరావుపేట క్రైమ్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** నరసరావుపేటలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని దానికి నిదర్శనమే క్రికెట్ బుకీల అరెస్టు అని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మోలాలి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీ చొరవతో క్రికెట్ బుకీలను అరెస్టు చేయడం శుభపరిణామమని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేటలో ఒక్క క్రికెట్ బుకీలే కాకుండా గంజాయి అక్రమ రవాణా ఎరులై పారుతుందన్నారు. అలానే జోరుగా మట్కా, కల్తీ నూనెలనుంచి మెడిసిన్ వరకు ఇలా ప్రతీదీ కల్తీల మాయం అయ్యాయన్నారు. ఇదంతా అధికారులకు సైతం తెలుసన్నారు. ఆయా శాఖల అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో కల్తీ రాయుళ్ళు ఇష్టరాజ్యంగా అన్నింటిని కల్తీమయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాఆరోగ్యం గాలికి వదిలిసారని ప్రజల ఆరోగ్యంతో చెలగాటం అడేవారు కొందరైతే మరి కొందరు మత్తుకు బానిసలుగా మారుస్తున్నరని చెప్పారు. నరసరావుపేటలోని స్లం ఏరియాలను టార్గెట్ చేసుకుంటూ మైనారిటీ కూడా తీరని పిల్లలకు గంజాయి బానిసలగా మారుస్తున్నారని మోలాలి ఆరోపించారు. అలానే గంజాయి మాఫియా, మట్కా మాఫియా, కల్తీ మాఫియాపై కూడా ఉక్కుపాదం మోపాలని విజ్ఞప్తి చేశారు.

# 5న అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 3,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం హోమియో వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం అంశంపై సభ నిర్వహించబడుతుంది. ఏప్రిల్ 5వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు నిర్వహించబడే ఈ ఆరోగ్యసభలో ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ ఉప్పాల మారుతీ నందన్ ప్రధాన వక్తగా పాల్గొంటారన్నారు.

